



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక





సంపుటి :04 సంచిక : 368 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ బుధవారం ఆగస్టు 06 2025

# పీ4 కార్యక్రమంపై ముఖ్యమంత్రి సమీక్ష

**-ఆగస్టు 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పీ4' కార్యక్రమం అమలు-2029 నాటికి జీరో పావర్టీ సాధించడమే ప్రధాన లక్ష్యం**

**-'మార్గదర్శులు' స్వచ్ఛందంగా 'బంగారు కుటుంబాలకు' సాయం**

**- పేద వృద్ధురాలికి అండగా నిలిచిన పారిశుద్ధ్య కార్మికురాలికి సీఎం ప్రశంస**

డబ్బుతో పని లేదు, స్పందించే మనసుంటే చాలు... పేదలకు అండగా నిలిచేందుకు అదే పెద్ద అర్హత... చిన్న సాయమైనా సరే, కష్టాల్లో ఉన్న కుటుంబానికి అది కొండంత భరోసా ఇస్తుంది... సరిగ్గా ఇదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో పేదరికంపై సరికొత్త యుద్ధానికి రాష్ట్ర ప్రభుత్వం తెరలేపిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మానవతావాదుల భాగస్వామ్యాన్ని జోడిస్తూ 'పీ4' (ప్రజల భాగస్వామ్యంతో పురోగతి, పేదరిక నిర్మూలన) అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 2029 నాటికి రాష్ట్రాన్ని శూన్య పేదరిక రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా, ఆగస్టు 19వ తేదీ నుంచి ఈ వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు నేడు ప్రకటించారు.

మంగళవారం సచివాలయంలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందుతున్నా, కొన్ని కుటుంబాలకు నైపుణ్యం, మార్గనిర్దేశం, మానసిక స్థైర్యం వంటి అదనపు తోడ్పాటు అవసరమని, ఆ లోటును 'మార్గదర్శకులు' భర్తీ చేస్తారని ఆయన అన్నారు.

**హేమలతే నిజమైన మార్గదర్శి!**

ఈ కార్యక్రమ స్ఫూర్తికి అసలైన నిర్వచనం చెప్పడానికి ముఖ్యమంత్రి అవనిగడ్డకు చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు హేమలత ఉదంతాన్ని ఉటంకించారు. "ఆమె ఆర్థికంగా నిరుపేద. అయినా తనకంటే కష్టాల్లో ఉన్న ఓ వృద్ధురాలికి అండగా నిలబడింది. రోజూ ఆమె ఇంటికెళ్లి సపర్యలు చేస్తోంది. ఇంతకంటే గొప్ప మానవత్వం ఏముంటుంది? డబ్బున్న వారే దానం చేయాలనేమీ లేదు. ఆదుకోవాలనే సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరూ మార్గదర్శి కావచ్చు. హేమలత లాంటి వారే ఈ కార్యక్రమానికి నిజమైన స్ఫూర్తి ప్రదాతలు," అని సీఎం భావోద్వేగంతో ప్రశంసించారు.

**స్వచ్ఛందమే... ఒత్తిడికి తావులేదు!**

సమాజంలో స్థిరపడిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేదరికంలో మగ్గుతున్న 'బంగారు కుటుంబాల'కు చేయూతనివ్వడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని సీఎం స్పష్టం చేశారు. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు, బలవంతాలకు తావుండకూడదని అధికారులకు గట్టిగా



సూచించారు. "ఇది మానవత్వంతో ముడిపడిన కార్యక్రమం. మనసున్న వారే ముందుకు వస్తారు. గతంలో జన్మభూమి వంటి కార్యక్రమాలను విమర్శించినట్లే, దీన్నీ కొందరు నీరుగార్చాలని చూస్తారు. వాటిని పట్టించుకోవద్దు" అని ఆయన హితవు పలికారు.

ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు

# ఏపీ బలంగా పుంజుకుంటోంది...

**- మంత్రి నారా లోకేశ్**

**జూలైలో రికార్డు స్థాయిలో రూ.3,803 కోట్ల జీఎస్టీ వసూళ్లు**
**గత ఏడాదితో పోలిస్తే 14 శాతం వృద్ధి నమోదు అని లోకేశ్ వెల్లడి**
**దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు అని వివరణ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దీనికి నిదర్శనంగా జూలై నెలలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డు సృష్టించాయని రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలను వెల్లడించారు.

రాష్ట్రంలో 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎన్నడూ లేనంతగా 2025 జూలై నెలలో రూ.3,803 కోట్లు వసూలైనట్లు లోకేశ్ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆయన వివరించారు. ఈ వృద్ధి రేటు దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికమని, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మూడో స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ మళ్లీ పుంజుకుంది, ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు.ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విజయవాడలో బుధవారం 'ఎంపవరింగ్ ఇండియాస్ గ్రీన్ ఫ్యూచర్' పేరుతో గ్రీన్ స్కిల్లింగ్ సదస్సును నిర్వహించనుంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ కార్యక్రమంగా దీన్ని అభివర్ణిస్తున్నారు.ఈ సదస్సు ద్వారా సౌర, పవన విద్యుత్ తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో వేలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నారు. స్వనీతి ఇనిషియేటివ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు 250 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

# జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచింది:

**-నిమ్మల రామానాయుడు**

జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లులో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... కక్షలు, అక్రమ కేసులు, దాడులు, విధ్వంస పాలన తప్పితే ప్రజా సంక్షేమాన్ని జగన్ ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు.

పాలకొల్లు వైసీపీ నేతలు క్రికెట్ బెట్టింగ్ లో దొరికినా, వారి అక్రమ సంపాదన వెలుగు చూసినా సాక్షి దినపత్రికలో ఎందుకు ప్రచురించలేదని రామానాయుడు ప్రశ్నించారు. తాను బాధ్యతతో పని చేస్తుంటే... సాక్షి దినపత్రికలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వివిధ శాఖల నుంచి రూ. 430 కోట్ల పనులు తన నియోజవర్గంలో జరుగుతున్నాయని చెప్పారు.

టిడ్కో గృహాల ప్రారంభోత్సవ సభలో స్టేజిపై నుంచి తమను గెంటివేసినప్పుడు సాక్షి పత్రిక ఏమైందని మండిపడ్డారు. తమపై దాడులు చేసి తమపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన చరిత్ర వైసీపీదని అన్నారు. తాము నిర్మించిన ఒక్కో టిడ్కో ఇంటిపై రూ. 3.65 లక్షల రుణం తీసుకుని గత జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు



# కూటమి పాలనలో అవినీతి పేట్రేగింది: జగన్

**-చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై జగన్ ఫైర్**

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో అవినీతి విచ్చలవిడిగా పేట్రేగిపోయిందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యంగా మద్యం వ్యాపారం, అక్రమ ఇసుక తవ్వకాలు, అమరావతి భూముల వ్యవహారాల్లో అవినీతి తారస్థాయికి చేరిందని ఆయన మంగళవారం విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ లీగల్ సెల్ న్యాయవాదుల సమావేశంలో జగన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు ప్రమాదకర స్థాయికి చేరాయని అన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలతో పోలిస్తే అమరావతి రాజధాని పనులను రెట్టింపు ధరకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను రూ. 2.49కి కొనుగోలు ఒప్పందాలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం రూ. 4.60కి కొనుగోలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం సూపర్-6, సూపర్-7 వంటి మోసపూరిత పథకాలతో ప్రజలను మోసం చేసినట్టే, న్యాయవాదులను కూడా వంచిస్తోందని జగన్ అన్నారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపులు నడుస్తున్నాయని, పర్మిట్ రూమ్‌లను అక్రమంగా అమ్ముకుంటున్నారని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారని ఆరోపించారు. చిన్న పరిశ్రమ పెట్టాలన్నా లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని, కొందరు పోలీసు అధికారులే జూదం క్లబ్‌లకు అండగా నిలుస్తున్నారని జగన్ విమర్శించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయం, ధర్మం కనుమరుగయ్యాయని, ప్రతిపక్షంలో ఉన్నారనే కారణంతో ఎలాంటి ఆధారాలు లేకుండానే వ్యక్తులను జైలుకు పంపుతున్నారని జగన్ అన్నారు.



బెదిరింపులతో తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని, ఇది సిగ్గుచేటైన రాజకీయ సంస్కృతి అని అభివర్ణించారు. అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా న్యాయవాదులు ముందుండి పోరాడాలని, బాధితులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.త్వరలోనే ఓ కొత్త మొబైల్ యాప్‌ను ప్రారంభించనున్నట్లు జగన్ ప్రకటించారు. ప్రజలు తమకు జరిగిన అన్యాయాలను ఆధారాలతో సహా ఈ యాప్‌లో నమోదు చేయవచ్చని, ఈ సమాచారాన్ని డిజిటల్ లైబ్రరీలో భద్రపరిచి అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ హయాంలో న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ. 100 కోట్లు కేటాయించామని, లా నేస్తం పథకం ద్వారా యువ న్యాయవాదులను ఆదుకున్నామని జగన్ గుర్తుచేశారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# సినీ కార్మికుల వేతనాలు పెంచాలి: మంత్రి కోమటిరెడ్డి సూచన

టాలీవుడ్ సినీ పరిశ్రమలో కార్మికులు, నిర్మాణ సంస్థల మధ్య కొద్దికాలంగా నలుగుతున్న వేతన వివాదంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనే బాధ్యతలను ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు అప్పగిస్తున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సినీ కార్మికుల వేతనాల పెంపు ఆవశ్యకతను నొక్కి చెప్పారు. "హైదరాబాద్ వంటి నగరంలో జీవించాలంటే కచ్చితంగా వేతనాలు పెంచాల్సిందే" అని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలో దిల్ రాజుకు ఉన్న అనుభవం, అందరితో ఉన్న సత్సంబంధాల దృష్ట్యా ఈ కీలక బాధ్యతను ఆయనకు అప్పగించినట్లు తెలిపారు. కార్మికులు, నిర్మాతల మధ్య సమన్వయం సాధించి, ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని దిల్ రాజుకు సూచించినట్లు వెల్లడించారు.సినిమా టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నప్పుడు, అందుకు ప్రతిఫలంగా నిర్మాతలు కూడా కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి హితవు పలికారు. తెలుగు చిత్ర పరిశ్రమ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని, అందువల్ల ఈ వివాదాన్ని త్వరగా ముగించడం అందరికీ శ్రేయస్కరమని అన్నారు.తన



ఢిల్లీ పర్యటన ముగిసిన వెంటనే నేరుగా సినీ కార్మికులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటానని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ జోక్యంతో ఈ వివాదం త్వరలోనే ముగింపు పలుకుతుందని పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.



# ఏకగ్రీవంగా మణింద్రం ఎంపీటీసీ స్థానం.

అక్షర విజేత ,రామకుప్పం:
ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇటీవల రామకుప్పం మండల పరిధిలోని మణింద్రం (జనరల్ మహిళ) ఉప ఎన్నికల ప్రక్రియలో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అరుణ జ్ఞాన శేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రామకుప్పం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్. రమాకాంత్ పేర్కొన్నారు. వైకాపా మరియు తెలుగుదేశం పార్టీ రెండవ అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేయగా నామినేషన్ పత్రాలలో సరైన విధంగా డాక్యుమెంట్లు సమర్పించకపోవడంతో వాటిని తిరస్కరించడం జరిగిందని అందుచేత తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్నిఅరుణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రెడ్డి ,నరసింహులు, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సీతాపతి, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి ,కో ఇన్చార్జ్ కామ్రాజ్ నాయక్ ,ముఖ్య నేతలు నందా రెడ్డి ,గజేంద్ర, రామలింగారెడ్డి ,విజయ్ కుమార్ రెడ్డి, అల్లి శ్రీను, బాలు, సుబ్రీ ,సీఎం నాయక్, ఆదిల్ ,భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌ని కలిసిన బైర శ్రీను.



అక్షర విజేత మాడుగుల
రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్. ను మాడుగుల గ్రామానికి చెందిన కూటమి నాయకుడు బైర శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. విశాఖపట్నం లొ మంగళవారం జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి నాదేండ్ల మనోహర్. ను కలిసి మాడుగుల లొ నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్టు. శ్రీను తెలిపారు. అయితే మంత్రి మనోహర్ స్పీకర్ చేసినప్పటి నుండి అయన తో పరిచయం ఉందని. చాలా రోజులు తరువాత మళ్ళీ కలవడంతో చాలా ఆప్యాయంగా పలకరించరని శ్రీను ఆనందం వ్యక్తం చేసారు..

# ఇంచార్జి డి టి ఓ గా నాయక్



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాయక్ ఇన్చార్జి డిటిఓ గా నియమితులయ్యారు. సందర్భంగా ఆయన శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు

# జర్నలిస్టుల సమస్యలపై తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు



అక్షర విజేత,ఏలేశ్వరం:ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కమిటీ, స్వాతి ప్రసాద్ ఆదేశాల మేరకు ఏలేశ్వరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ నుండి ప్రధాన రహదారి మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఇంచార్జ్ తహసీల్ధార్ పొన్నాలుకు వినతిపత్రం అందజేశారు.మంగళవారం జర్నలిస్టుల డిమాండ్స్‌ని పురస్కరించుకుని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు స్వర్ణ పూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు జారీ చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.అక్రిడేషన్లు లేకపోవడంతో జర్నలిస్టులు పలు సదుపాయాలు పొందలేకపోతున్నారని చెప్పారు. పాత అక్రిడేషన్ల గడువును పలుమార్లు పొడిగిస్తూ కొత్త అక్రిడేషన్లు జారీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.దీనితో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ లేకపోవడమే కాకుండా వారికి ఆరోగ్య బీమా,ఇతర సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇప్పటికీ కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికే మూడు విడతలుగా అక్రిడేషన్ల గడువు పొడిగించుకుంటూ వచ్చినట్లు వివరించారు.ఆగస్టు 31తో మరోసారి గడువు ముగిస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం, పక్కా గహ నిర్మాణం,ఆరోగ్య భీమా తదితర సౌకర్యాలు కల్పించాలని జర్నలిస్టులు కోరారు.ఈ కార్యక్రమంలో కుంపట్ల ప్రసాద్,శలా మల్లికార్జునరావు,ముప్పల శ్రీను, పారేపల్లి గంగా ప్రసాద్,దాసరి కృష్ణ, గొల్లపల్లి రాజబాబు,పోతుల లావరాజు,ఆకుల శివాజీ,రాచర్ల రమేష్,శిడగం మాధవ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం రూరల్ మండల భాజపా కార్యవర్గ విస్తరణ సమావేశం



అక్షర విజేత ప్రత్తిపాడు ప్రతినిధి:భాజపా కార్యాలయంలో నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికచేసుకోవడం జరిగింది. మంగళవారం నిర్వహించిన ఈ ఎంపికలో ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ అధ్యక్షతన కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్,భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు, కాకినాడ జిల్లా మాజీ సైనిక విభాగ కన్వీనర్ కర్రి ధర్మరాజు,ఏలేశ్వరం రూరల్ మండల పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజాల ఆధ్వర్యంలో నూతన కమిటీల ఎన్నికలు జరిగాయి.ఈ కమిటీల్లో మండల వైస్ ప్రెసిడెంట్ లుగా కొప్పిశెట్టి సత్యనారాయణ,పతివాడవెంకటేశ్వరరావు,దాసం.వి.వి సత్యనారాయణ,ఆలేటి నాగేశ్వరరావు,పేకేటి నాగేశ్వరరావు , ఎలుగుబంటి సూరిబాబు మండల జనరల్ సెక్రెటరీలు గాకరెడ్ల యేసుబాబు,పోలినాటి వీవీ సత్యనారాయణ,ముళ్ళ మాధవ్.ఏలేశ్వరం యువ మోర్చ ప్రెసిడెంట్ గా గరిక నాగు,మహిళా మోర్చ ప్రెసిడెంట్ తమరాల సత్యవతి,ఎస్సీ మోర్చ ప్రెసిడెంట్ ఏడిద వీర నాగు, కిసాన్ యువ మోర్చ ప్రెసిడెంట్ కూరకుల బలరాముడు,ఓబీసీ మోర్చ ప్రెసిడెంట్ అలేటి అనిల్ కుమార్ మరియు ఎస్.టి.మోర్చ ప్రెసిడెంట్ సూర్ల గంగరాజు ఎన్నుకోవటం జరిగింది.నూతన సభ్యులను ఎన్నుకుని పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రమాణాలను చేయించారు.ప్రాంతాలవారీగా పార్టీ బలోపితం చెయ్యాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

# నూతన ఎంపీటీసీ సభ్యురాలకు ఘనంగా సన్మానం

అక్షరవిజేత,రామకుప్పం :
మండల సమావేశం మందిరంలో మంగళవారం మణింద్రం ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీమతి అరుణ జ్ఞానశేఖర్ రెడ్డిని మండల తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దుశ్యాలవులతో పూలమాలలతో వారిని సన్మానించి స్వీట్లు పంచారు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి నరసింహాలు ,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సీతాపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయడానికి నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు కృషి చేయాలని ఇటు మండలానికి అటు కుప్పం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కామరాజ్ నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, మాజీ ఎంపిటిసి అల్లి శ్రీను, ముఖ్య నేతలు చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్ చలం, నారాయణస్వామి, బాలు,సుబ్రీ,వెంకటస్వామి, ఉమేష్, భానుమూర్తి ,సతీష్, లక్ష్మీనారాయణ, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి.....




అక్షర విజేత కోటనందూరు.
జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టు సంఘాల నాయకులు తునిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించి ఇళ్ల స్థలాలు అక్రిడేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కాకినాడ జిల్లా తునిలో జర్నలిస్టు సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తునిలో జర్నలిస్టుల డిమాండ్స్ డే ను నిర్వహించారు. అక్రిడేషన్లను సకాలంలో మంజూరు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని, హెల్త్ కార్డులలో ఉన్న లోపాలను సవరించాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్స్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ తాహసిల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. డిప్యూటీ తాహసిల్దార్ ప్రదీప్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియా మిత్రులు తమ డిమాండ్లను వివరించారు. ఏపీయూడబ్ల్యూజే కాకినాడ జిల్లా కార్యదర్శి దేవవరపు కృష్ణార్జునరావు, సీనియర్ పాత్రికేయులు డి ఎస్ ఎస్ ప్రభాకర్, పోలమరశెట్టి మధు, అద్దాల నానాజీ, పసుపులేటి శ్రీధర్, కంకిపాటి నానాజీ, చక్కిరాల చక్రి,పల్లా ప్రసాద్, మేడిశెట్టి వెంకట్, తుని న్యూస్ సురేష్, బెక్కం శీను, చిన్ని , సంతోష్, సాగర్, ఉప్పలపాటి చిన్న , కూరగాయల స్వామి, పిల్లి ప్రసాద్ ,కందా చిట్టి బాబు , వల్లి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి రెండు మేకలు మృతి



అక్షర విజేత గుడిబండ
మండల పరిధిలోని హిరేతూర్పి గ్రామానికి చెందిన గోవిందప్ప గారి తిమ్మప్ప (64) సంవత్సరాలు తండ్రి గోవిందప్ప అతను అదే గ్రామంలో మేకలు మేపుతూ జీవనం చేస్తూ ఉండేవాడు అదే గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి మల్బరీ షెడ్డు వద్ద ప్రమాదవశాస్తూ ఎలక్ట్రికల్ షాక్ తగిలి 2 మేకపిల్లల తిమ్మప్ప అక్కడికక్కడే మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎస్సై రాజ కుళ్లయప్ప విద్యుత్ ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# జగన్ మాటలు నమ్మి మరొకసారి మోసపోకండి...

## -రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేసిన యనమల.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం రాష్ట్ర సంపదను దోచుకున్న జగన్ బ్యాచ్ మళ్ళీ ప్రజలను నయవంచన చేయడానికి వస్తున్నారని, మాఫియా లీడర్ జగన్ అండ్ కో మాయమాటలను నమ్మి మరో సారి మోసపోవద్దని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేసారు.కాకినాడ జిల్లా కోటనందూరు పీఏసీ ఎస్ త్రీ మెన్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యనమల అనంతరం జరిగిన సభలో వైకాపా పై నిప్పులు చెరిగారు.గతంలో జగన్ కు ఒక్క చాన్స్ ఇస్తే రాష్ట్రాన్నే మింగేసాడని,మళ్ళీ అధికారం కోసం మాయలోడు మళ్ళీ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మి అసత్య ప్రచారం చేస్తున్నాడని యనమల మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తుంటే రాష్ట్ర అభివృద్ధికి వైకాపా మోకాలడ్డుతుందని యనమల ఆరోపించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వైసిపి నేతలు పారిశ్రామికవేత్తలకు లేఖలు రాసి అడ్డుపడుతున్నారని , వైసీపీకి దోపిడి దౌర్జన్యాల తప్ప రాష్ట్ర ప్రగతి ఏమాత్రం పట్టడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర పురోభివృద్ధికి పెట్టుబడులను తీసుకొని వస్తుందన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు ద్వారా సూపర్ సిక్స్ పథకాలు దాదాపు పూర్తి చేసిట్టేనని యనమల పేర్కొన్నారు. తమ ప్రభుత్వం విద్య ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని ఇకపై ఆరోగ్య భద్రత కల్పించే ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు
ప్రజల ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రజా ఆకాంక్షలు నెరవేర్చినందుకు యువ నాయకత్వం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



# పాయకరావుపేటలో జర్నలిస్టుల సమస్యలపై తహసిల్దార్‌కు ప్రెస్ క్లబ్ సభ్యుల వినతిపత్రం

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :
రాష్ట్రంలో ఏపీయుడబ్ల్యూజే డిమాండ్స్ డే కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షులు ఐవి సుబ్బారావు పిలుపు మేరకు పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ సహా ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కోమర్తి గోవిందరావుల ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావుకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి నూతనంగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఇంటి నివేసన స్థలాలు కేటాయించాలని,భీమా సౌకర్యం కల్పించాలన్న డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నారు.జర్నలిస్టుల కోరికలను వెంటనే పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర కాలం గడుస్తున్నా ఇంత వరకు అక్రిడిటేషన్ పంపిణీ చేయక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.త్వరగా అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,ఉచిత ఆరోగ్య భీమా,జర్నలిస్ట్ పిల్లలకు కార్పొరేటర్ విద్యా సంస్థలు ఉచిత విద్య అందించేందుకు వీలుగా ఆదేశాలు జారీ చేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు తహసిల్దార్



మహేశ్వరరావుకు అందజేశారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ అందజేసిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తహసిల్దార్ మహేశ్వరరావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ గట్టెం వెంకటరమణ సహా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# రష్యన్ ఆయిల్ వివాదంలో అమెరికాకు చురకలు - భారత్ ధీటైన స్పందన:

ఇటీవలి కాలంలో భారత్, అమెరికా మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలు కొత్త మలుపు తిరిగాయి. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) దీటుగా స్పందించింది.

**రష్యన్ ఆయిల్ వివాద నేపథ్యం:**

ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, భారతదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తన అవసరాల కోసం కొనసాగిస్తోంది. ఉక్రెయిన్ యుద్ధానికి ముందు భారత్ యొక్క చమురు దిగుమతులలో రష్యా వాటా కేవలం 0.2 శాతం మాత్రమే ఉండగా, ప్రస్తుతం అది 35-40 శాతానికి పెరిగింది. ఈ గణనీయమైన పెరుగుదలకు కారణం, రష్యా అందిస్తున్న తక్కువ ధరలో క్రూడాయిల్ ను భారత్ కు అందించడానికి సిద్ధపడింది. భారత్ కు ఇంధన అవసరాలు అనివార్యం. అయితే, భారత్ ఈ ఆయిల్ కొనుగోళ్లను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా విమర్శిస్తున్నారు.అందుకు పరిహారంగా ఆగస్టు 7, 2025 నుంచి భారత ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తామని,ఇంకా ముందు రష్యన్ చమురు కొనుగోళ్లు ఆపకపోతే మరింత కఠిన ఆంక్షలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇది భారత్-అమెరికా సంబంధాలలో ఒత్తిడిని పెంచింది.

**భారత్ - స్పందన:**

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ ఒత్తిడిని "అన్యాయమైన, అసమంజసమైన" దాడిగా విమర్శించింది. భారత్ యొక్క చమురు కొనుగోళ్లు రాజకీయ ఆమోదం కోసం కాదు, ప్రపంచ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ఆర్థిక అవసరాలను తీర్చడానికి అని స్పష్టం చేసింది కూడా. ఈ స్పందనలో భారత్ యొక్క స్వయంప్రతిపత్తి అలాగే జాతీయ ఆసక్తులను రక్షించే నిశ్చయం స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా- ఐరోపా సమాఖ్య (ఈ.యూ.) రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తూనే, భారత్ పై ఒత్తిడి తీసుకొచ్చే "ద్వంద ప్రమాణాలు విధినాన్ని భారత్ ఖండించింది. ఉదాహరణకు, 2024లో ఐరోపా సమాఖ్య రష్యా నుంచి 16.5 మిలియన్ టన్నుల గ్యాస్ దిగుమతి చేసుకొంది. అమెరికా... యురేనియం, పల్లాడియం వంటి వస్తువులను రష్యా నుంచి దిగుమతి చేసుకొంటుంది. ఈ వాస్తవాలను ఎత్తిచూపుతూ, భారత్ అమెరికా యొక్క విమర్శలను తిప్పికొట్టింది.

**ఆర్థిక - రాజకీయ నీతి:**

భారత్ యొక్క ఈ స్పందన దాని దీర్ఘకాలిక "సంప్రదాయేతర" (నాన్-అలైన్‌మెంట్) విదేశాంగ విధానాన్ని ప్రతిబింబిస్తుంది. రష్యాతో దశాబ్దాలుగా కొనసాగుతున్న రక్షణ, మరియు శక్తి సంబంధాలను కొనసాగిస్తూనే, అమెరికాతో సహకారాన్ని బలోపేతం చేయడం భారత్ యొక్క వ్యూహం. ఈ సందర్భంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మేక్ ఇన్ ఇండియా" ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విధానం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక స్వావలంబనను సాధించడానికి ఉద్దేశించినది. ట్రంప్ యొక్క ఈ అసమంజస సుంకాలు, వాణిజ్య ఆంక్షలు భారత్‌ను ఈ దిశలో మరింత దృఢంగా నడవడానికి పురిగొల్పాయని చెప్పవచ్చు.

**అమెరికా ఒత్తిడి వెనుక ఉద్దేశాలు:**

ట్రంప్ , ఒత్తిడి వెనుక రెండు ప్రధాన ఉద్దేశాలు కనిపిస్తాయి. మొదటిది, ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా ఆర్థిక ఆదాయాన్ని తగ్గించడం. రష్యన్ చమురు కొనుగోళ్ల ద్వారా భారత్, చైనా వంటి దేశాలు చెల్లించే ధనం రష్యాకు ఆర్థిక బలాన్ని అందిస్తున్నాయని అందుకే రష్యా యుద్ధం లో విజృంభణ కొనసాగుతుందని అమెరికా భావిస్తోంది. రెండవది, అమెరికాతో భారత్ యొక్క వాణిజ్య ఒప్పందంలో తమకు అనుకూలమైన షరతులను రుద్దడం. అమెరికా-భారత్ వాణిజ్య లోటు 45 బిలియన్ డాలర్లుగా ఉంది, దీనిని తగ్గించుకోవాలని ట్రంప్ భావిస్తున్నారు. అయితే, భారత్‌పై ఒత్తిడి తెచ్చే సమయంలో, చైనా, టర్కీ వంటి ఇతర రష్యన్ చమురు కొనుగోలుదారులపై మాత్రం ఇదే విధమైన సమాన ఒత్తిడి అమెరికా తేవడం లేదు.ఈ



అసమాన వివక్ష విమర్శలకు దారితీసింది.

**విమర్శనాత్మక విశ్లేషణ:**

అమెరికా యొక్క ఈ ఒత్తిడి విధానం దాని స్వంత వైరుధ్యాలను బహిర్గతం చేస్తుంది. గతంలో, అమెరికా అధికారులు రష్యన్ చమురును తక్కువ ధరలకు కొనుగోలు చేయడం ద్వారా భారత్ ప్రపంచ చమురు ధరలను స్థిరీకరించడంలో సహాయపడిందని పేర్కొన్నారు. మాజీ రాయబారి ఎరిక్ గార్సెట్టి ఈ విషయాన్ని బహిరంగంగా అంగీకరించారు. అయినప్పటికీ, ఇప్పుడు ట్రంప్ యొక్క ఒత్తిడి ఈ వైరుధ్యాన్ని బయటపెట్టింది. భారత్‌ను ఒకవైపు రష్యాతో వాణిజ్యాన్ని ఆపమని చెప్పడం, మరోవైపు పాకిస్తాన్‌తో శక్తి ఒప్పందాలను ప్రోత్సహించడం ట్రంప్ విధానంలోని అస్థిరతను చూపిస్తుంది. పాకిస్తాన్‌తో అమెరికా యొక్క కొత్త వర్తక, వాణిజ్య సహకారం, ముఖ్యంగా చమురు మరియు ఖనిజ వనరుల సహకారం, భారత్‌ను మరింత అప్రమత్తం చేస్తుంది.

**భవిష్యత్తు దిశ:**

ఈ వివాదం భారత్‌కు రెండు ముఖ్యమైన సవాళ్లను తెస్తుంది. మొదట, రష్యన్ చమురు దిగుమతులను ఆపితే, భారత్ యొక్క చమురు దిగుమతి ఖర్చు సంవత్సరానికి 9-11 బిలియన్ డాలర్లు పెరిగే అవకాశం ఉంది. ఇది ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని తీవ్రంగా పెంచుతుంది. రెండవది, అమెరికాతో వాణిజ్య చర్చలలో భారత్ యొక్క స్థానం బలహీనపడే ప్రమాదం ఉంది. అయినప్పటికీ, భారత్ యొక్క ధీటైన స్పందన దాని జాతీయ ఆసక్తులను రాజీ పడబోదని స్పష్టం చేస్తుంది. ఆగస్టు 25-29 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే వాణిజ్య చర్చలు ఈ సమస్యలను పరిష్కరించడానికి కీలకం కానున్నాయి.

చివరిగా...రష్యన్ చమురు వివాదం భారత్ యొక్క స్వయంప్రతిపత్తి, ఆర్థిక వ్యూహాన్ని పరీక్షిస్తోంది. అమెరికా యొక్క ఒత్తిడి ఒకవైపు రాజకీయ ఒత్తిడిగా కనిపిస్తుండగా, భారత్ యొక్క స్పందన దాని దీర్ఘకాలిక విదేశాంగ విధానాన్ని బలోపేతం చేస్తుంది. "మేక్ ఇన్ ఇండియా" ఉద్యమం, రష్యాతో సంబంధాలను కొనసాగించడం ద్వారా, భారత్ తన ఆర్థిక రాజకీయ, సార్వభౌమాధికార స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి దృఢసంకల్పంతో ఉంది. ఈ సంక్షోభం అంతర్జాతీయ రాజకీయాలలో శక్తి(పవర్ ఇక్విలిబ్రియం) సమతుల్యతను, ద్వంద్వ ప్రమాణాలను మరోసారి బయటపెట్టింది. భవిష్యత్తులో, భారత్ ఈ సవాళ్లను ఎదుర్కొని, తన జాతీయ ఆసక్తులను రక్షించుకోవడం లో విజయవంతం కాగలదని ఆశిద్దాం.

లిడాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

## ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

## ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: జర్నలిస్టుల సంక్షేమంతో ముడిపడిన అక్రిడిటేషన్ కార్డులను ఇక పొడిగించకుండా తక్షణమే కొత్త కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) డిమాండ్ చేసింది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా శాఖ మరియు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ తాడేపల్లిగూడెం సంయుక్త ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం ధర్నా నిర్వహించారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు సుందరనీడి వెంకట లక్ష్మయ్య, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి రంగ సురేష్, ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు, కోశాధికారి శీలి రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి గారపాటి ప్రసాద్, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు షేక్ ఖాదర్, చిక్కాల రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు పాలడుగు సతీష్, అడపా సూర్య ప్రకాష్, యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోలాటి మోషేబాబు, బాసంశెట్టి బాల బాలాజీ తదితర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకున్న వీరంతా ముందుగా కొద్దిసేపు నినాదాలు చేసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కతీబ్ కౌసర్ భానోకు ఏపీయూడబ్ల్యుజే డిమాండ్లు, జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐజేయు జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్ మాట్లాడుతూ కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో జర్నలిస్టులు అనేక విధాలుగా నష్టపోతున్నారన్నారు. జర్నలిస్టుగా అర్హత కలిగిన వారికి కూడా కార్డులు లేక అనేక ప్రయోజనాలు కోల్పోతున్నారన్నారు. తక్షణమే నూతన అక్రిడేషన్ పాలసీని ప్రకటించి కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భీమా, ప్రమాద బీమా, ఇళ్ల స్థలాలు, పెన్షన్ వంటి సదుపాయాలను కల్పించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ తాత్సారం చేయకుండా కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గజపతి ప్రసాద్ మాట్లాడుతూ కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోతే యూనియన్ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి రంగ సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఎంతో కీలకమైన అక్రిడిటేషన్ కార్డులను తక్షణమే కొత్తవి



ఇవ్వాలని కోరారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జి బాబు మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దేవా శివప్రసాద్, ఏ.వి. నరసింహారావు, పెద్దోజు మురళి, ఏ.వి.రామరాజు, బూర్గుల భాను శ్రీనివాస్, వానపల్లి పుండరీకాక్షుడు, కే.ఆశీర్వాదం, మార్లమూడి ఏసుదాసు, చింతకాయల దొరబాబు, జి.ఎం.రాజు, కాసాని వెంకటరత్నం, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, కొత్తపల్లి గోపీచంద్, చిట్రోజు కృష్ణ, ఆకుల రమేష్, గంటా శ్రీను, గంటా శివ, మేకా ఆదినారాయణ, ఐతం ప్రసాద్, కే.శ్రీనివాస్, సతీష్, కమల్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# టిడ్ కో కాలనీవాసులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

### -శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్




అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ గృహాలు, టిడ్ కో కాలనీలోని నివాసితులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఎల్ అగ్రహారంలో నిర్మించిన టిడ్ కో కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రేషన్ దుకాణాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసుల సౌకర్యం కోసం రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేశామన్నారు. కాలనీలో రక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం, మురుగునీరు పారుదల సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేషన్ దుకాణం ఏర్పాటు చేయడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, పౌర సరఫరాల డిప్యూటీ తాహసిల్దార్ అన్నపూర్ణ, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు వాడపల్లి సుబ్బరాజు, జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, మాజీ కౌన్సిలర్ ఎన్ వి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఐదు ఎనిమిది వార్డులలో ఆరు లక్షల రూపాయల బియ్యంతో నిర్మించే సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన తాడేపల్లిగూడెం పట్టణం ఒకటవ వార్డు సచివాలయం వద్ద వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో తెలియని చేతుల ప్రభుత్వం కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తహసిల్దార్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.



# స్మార్ట్ మీటర్లు ఏర్పాట్లు ఉపసంహరించుకోవాలి:

అక్షర విజేత,ప్యాపిలి:

స్థానిక పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఆవరణలో భారత్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి గార్లదీన్నే మహేష్, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే సర్దుబాటు చార్జీలా పేరుతో రూ 15,485 కోట్ల భారం ప్రజలపై మోపింది అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రగా వ్యవహరిస్తుంది, గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ ఛార్జీలు పెంపు తీవ్రంగా వ్యతిరేకించాడు మంత్రి లోకేష్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు పగలగొట్టాలని అందుకు నాది బాధ్యత అన్నారు నేడు నోరు మెదపడం లేదు అదాని తో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని గతంలో డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తామని, హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి అయి ఏడాది కాలంలోనే నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలు బారాలు మోపాడు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అదానితో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లు పాటు దాదాపు ఒక లక్ష పదివేల కోట్ల రూపాయలు భారం ప్రజలపై పడుతుంది ఈ ఒప్పందరపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష గాని విచారణ గాని నోరు మెదప డం కానీ చేయడం.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలనీ అదాని తో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని




సిపిఐ డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రాష్ట్ర ప్రజలని ఇందులో కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో హమాలీల సంఘం, ఆటో రిక్షా కార్మికులు సిపిఐ నాయకులు రామచంద్రుడు శీను మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ప్రయాణం హామీ అమలు సంచలనాత్మక నిర్ణయం:

### -జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్

అక్షర విజేత,ప్యాపిలి:

ఉచిత ప్రయాణం హామీ ని ఆగస్టు 15 నుండి అమలు చేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం సంచలనాత్మకమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్ అన్నారు. మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగల్ రావు ఆధ్వర్యంలో

రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ప్యాపిలి మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ వలిలు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణను విజయవాడలొ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లా అనుదీప్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటుతో సతమతమవుతున్న సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15 నుండి ఉచిత ప్రయాణం పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుండడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలొ దూదేకుల అల్లాబాషా పాల్గొన్నారు.



## కోటనందూరు పిఏసిఎస్ చైర్మన్ నాగేశ్వరరావు మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం......





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోఆపరేటివ్ వ్యవస్థతో ఏ రంగంలోనైనా ప్రజా ప్రయోజనం చేకూరుతుందని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.కోటనందూరు పీఏసీ ఎస్ చైర్మన్ పెనుముచ్చు నాగేశ్వరరావు, డైరెక్టర్లు బైలపూడి శ్రీరామ్మూర్తి, ముప్పిడి జమీలు ప్రమాణస్వీకారోత్సవం మండల టీడీపీ అధ్యక్షుడు పోతల సూరిబాబు అధ్యక్షతన అట్టహాసంగా జరిగింది.డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, తోట నగేష్ లతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన యనమల తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన ఆయన సొసైటీ పాలకులను అభినందించారు.ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ సహకార రంగం బలోపేతం గా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్న సంకల్పంతో
తాను సింగిల్ విండో విధానాన్ని అమలు చేస్తామని, ఆతర్వాత ప్రభుత్వాలు ఉదాసీనతగా వ్యవహరిస్తే జగన్ ప్రభుత్వం సహకార రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.నూతన పాలక మండలి పదవులను బాధ్యతగా స్వీకరించి రైతులకు మేలు చేకూర్చాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో
సీనియర్ నేతలు యనమల రాజేష్,చింతంనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్,గాడి రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, వైస్ చైర్మన్ అద్దేపల్లి బాలాజీ జానకీ, పెంటకోట భాస్కర సత్యనారాయణ గొర్లి అచ్చియ్యానాయుడు దంతులూరి చిరంజీవి రాజు షేక్ బడా సాహెబ్, షేక్ నవాబు జానీ,వెలగా వెంకట కృష్ణారావు , వెలుగుల గోపాలకృష్ణ,బోడపాటి సత్యనారాయణ,సయ్యాది సత్యనారాయణ, పంపనబోయిన శివన్ నారాయణ,కొరుప్రోలు రఘు,ఇనుగంటి సత్యనారాయణ,మల్ల గణేష్,కుసుమంచి
సత్యనారాయణ చోడిశెట్టి గణేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, లాయర్ కృష్ణ,కొయ్యా కేశవ్ పెనుముచ్చు నాగూర్,పెనుముచ్చు ప్రవీణ్,పెదపాత్రుని శ్రీనివాస్,సామినీడి కృష్ణార్జునుడు , దూలం మాణిక్యం,నెమ్మాది సత్యనారాయణ, బంటుపల్లి వెంకటేశ్వర రావు, వంగలపూడి నాగేంద్ర, కుటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పి. కొట్టం మరియు కేఈ చిన్నయ్యపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం......

### -వ్యవసాయ శాఖ ఈవో చంద్రశేఖర్.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు
మండలం కె. ఈ. చిన్నయ్యపాలెం మరియు పి. కొట్టం గ్రామలలోపొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి నారుమడిలో ఎరువులు 5 సెంట్ల నారుమడికి 2 కిలోలు యూరియా 1 కిలోలు పొటాష్. వేసుకోవాలి మరియు వరి నారుమడిలో జింక్ లోపాన్ని గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాములు జింక్ సల్ఫేటు ద్రావణాన్ని పిచికారి చెయ్యాలి అని చెప్పడం జరిగింది . మెరక భూములలో రాగులు, మినుములు, కందులు సాగు చెయ్యమని చెప్పారు. తొలకరి మినికిట్ మినుములు, వరి పంట గట్లపై సాగు చెయ్యటానికి కందులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని వారికి చెప్పడం జరిగింది. అలాగే రాగి విత్తనాలు 50% సబ్సిడీలో రైతు సేవ క్రేంద్రం నందు అందుబాటులో ఉన్నాయి అని చెప్పడం జరిగింది.అలాగే వరి పంట సాగు చేసే ప్రతి రైతు పంటల బీమా చేయించుకోవాలని చెప్పారు ఎకరానికి 769/- రూ కట్టి పంటల బీమా మీ సేవ నందు చేయించి కోవాలని చెప్పారు .క్రాప్ లోన్ తీసుకొనే రైతులకు బ్యాంకు వాళ్ళే భీమా చేస్తారు అని చెప్పారు.కౌలుకి సాగు చేస్తున్న కౌలు రైతులందరూ ఆర్.ఎస్.కె నందు నమోదు చేయించుకుని సి సి ఆర్ సికార్డు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వరి పొలం గట్ల మీద వెయ్యుటకు కందులు విత్తనాలు రైతులకు ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు జగ్గ అప్పారావు , సురేష్ , విహెచ్ఎ సాయి మరియు గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు



## స్మార్ట్ మీటర్లు విధానం రద్దు చేయాలి...

### -మండల కార్యదర్శి పద్మ.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా మంగళవారం చేయడం జరిగింది. కోటనందూరు మండల కార్యదర్శి ఎస్కే పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని, విద్యుత్ వినియోగదారుల ఇళ్ళకు అదాని ప్రి పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు అని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సత్తిబాబు ,నాగేశ్వరరావు, రత్నం ,రామలక్ష్మి, నరస ,పార్వతి, సత్యవతి, నూకరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ

### -ఎంపిహెచ్ఈఓ డి. నెహ్రు

### -పోస్టర్ ఆవిష్కరించిన జడ్పిటిసి లంక సూరిబాబు సహ వైద్య సిబ్బంది

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 12వ తేదీన మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలల్లో ఉన్న పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపిహెచ్ఈఓ డి.నెహ్రు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం జరిగిన అంగన్వాడీల అవగాహన సదస్సులో జడ్పిటిసి లంక సూరిబాబు,ఎంపిహెచ్ఈఓ డి.నెహ్రు సహా వైద్య సిబ్బంది ముందస్తుగా పోస్టర్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఎంపిహెచ్ఈఓ డి. నెహ్రు మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాల్లో ఉన్న 1 నుంచి 5 సంవత్సరాల పిల్లలు సహా పాఠశాలల్లో చదువుతున్న 6 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నులి పురుగులు మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు.ఆరోజు ఎవరైనా పిల్లలు గైర్హాజరైనట్లయితే మరలా తిరిగి 20 న నిర్వహించే మలి విడత కార్యక్రమంలో



నులి పురుగుల నివారణ మాత్రలు అందజేస్తారని తెలిపారు.ఈ సదవకశాన్ని 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిహెచ్ఈఓ డి.నెహ్రు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోఅంగన్వాడి
సూపర్వైజర్లు కే.లలిత, ఎస్కే బీబీ,లోవరాజు, అంగన్వాడీ టీచర్లు,తల్లులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర్లుచిత్రపటానికి నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , సోమేపల్లివెంకటసుబ్బయ్య , సోమేపల్లి వాసు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణము సి ఆర్ కాలనీ వాస్తవ్యులు సోమేపల్లి సురేష్ తండ్రి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమం చిలకలూరిపేట పట్టణంలోని ఎస్ ఎమ్ ఎస్ షాది ఖానా నందు జరుగుతుండగా ఆ కార్యక్రమమునకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య , సోమేపల్లి వాసు ఈ కార్యక్రమంలో వారి వెంట నాయుడు రమేష్ ,పెంటేల నారాయణమూర్తి ఏ వి ఎమ్ సుభాని , కొండెబోయిన ఆంజనేయులు , జాలాది సుబ్బారావు , కొండ్రగుంట రామకృష్ణ , దొప్పలపూడి అప్పారావు తదితరులున్నారు.
చిలకలూరిపేట పట్టణము సి ఆర్ కాలనీ వాస్తవ్యులు సోమేపల్లి సురేష్ తండ్రి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమం చిలకలూరిపేట పట్టణంలోనిఎస్ ఎం ఎస్ షాది ఖానా నందు జరుగుతుండగా ఆ కార్యక్రమమునకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన శాసనమండలి సభ్యుల మర్రి రాజశేఖర్ సోమేపల్లి వెంకటసుబ్బయ్య , సోమేపల్లి వాసు . ఈ కార్యక్రమంలో వారి వెంట నాయుడు రమేష్ ,పెంటేల నారాయణమూర్తి ఏవీఎం సుభాని , కొండెబోయిన ఆంజనేయులు జాలాది సుబ్బారావు కొండ్రగుంట రామకృష్ణ దొప్పలపూడి అప్పారావు తదితరులున్నారు

## శ్రీ మఠం లో సినీ నటుడు సాయికుమార్

### -ఘన స్వాగతం పలికిన శ్రీ మఠం అధికారులు



అక్షర విజేత మంత్రాలయం
ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం మంగళవారం సినీ నటుడు సాయికుమార్ విచ్చేశారు.వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ పీఆర్వో హెూన్నాళ్ళి వ్యాసరాజ్ ఆచార్ శ్రీ మఠం సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు.వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకొని మహా మంగళారతి వంటి విశేష పూజలు చేపట్టారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ విఐపి శేషవస్రం కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి పూర్వాశ్రమ కుమారుడు అప్రమేయాచార్, క్రిష్ణా స్వామి,శ్రీ మఠం ద్వారపాలకులు అనంత స్వామి, ప్రకాష్ స్వామి,పవన్ స్వామి, మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్, కానిస్టేబుల్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశువుల ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం చాలా అవసరం

### జడ్పిటిసి లంక సూరిబాబు

### వెలుగు కార్యాలయంలో అంగన్వాడీలు మాతా శిశువుల అవగాహన సదస్సు





అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :
మతా శిశువుల ఆరోగ్య సంరక్షణకు అంగన్వాడీల ద్వారా సరఫరా చేసేపౌష్టికారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి లంక సూరిబాబు విజ్ఞప్తి చేశారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయంలో బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి (ఎంపిహెచ్ఈఓ) డి.నెహ్రు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన అంగన్వాడీలు,మతా శిశువుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పిటిసి సూరిబాబు మాట్లాడుతూ గర్భిణీలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.
బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి (ఎంపిహెచ్ఈఓ) డి. నెహ్రు పోషకాహార విలువలు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు.పాలు,గుడ్లు సహా ఆకు కూరలు,పప్పు దినుసులు సహా వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యతల గురించి తెలియజేశారు.ప్రధానంగా
తల్లి పాలు శిశువుకు దివ్య ఔషధంగా ఉపయోగ పడతాయన్నారు.వాటి ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఆయన తల్లిపాలు శిశువుకు ఇవ్వడం మాతా శిశువులు ఆరోగ్యవంతమైన జీవన విధానన్నానికి వీలుంటుందన్నారు.
ప్రసవం అనంతరం ఒక గంట లోపల తల్లిపాలు (ముర్రుపాలు) పట్టించడం వల్ల శిశువుకు వ్యాధి నిరోధక ఉంటుందన్నారు.
అంగన్వాడీల పరిధిలో ఇస్తున్న పోషకాహారంతో పటి ఏఎన్ఎం పరిధిలో సరఫరా చేస్తున్న ఐరన్, కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా వాడాలని ఆయన
తల్లులకు సూచించారు. అలాగే ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహారంతో పాటు రోజుకు ఒక వేరుశనగ పప్పు ఉండ తినటం వల్ల గర్భిణీకి పుష్కలంగా ఐరన్ లభిస్తుందని ఎంపిహెచ్ఈఓ నెహ్రూ తెలిపారు.ఈ కార్యక్రమంలో
అంగన్వాడి సూపర్వైజర్లు కే.లలిత, ఎస్కే బీబీ,లోవరాజు, అంగన్వాడీ టీచర్లు,తల్లులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ ఆరాధనోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ భార్గవి

అక్షర విజేత మంత్రాలయం



మంత్రాలయం మండల కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ ఆరాధన ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మిగనూర్ సబ్ డివిజనల్ డిఎస్పి. భార్గవి. శ్రీ పుణ్యక్షేత్రాన్ని పరిశీలించి ఈ మంచాలమ్మ ను దర్శించుకుని. శ్రీ రాఘవేంద్ర స్వామి ఆశీస్సులతో శ్రీ స్వామీజీ ఆశీస్సులతో దర్శనార్థం ముగించుకుని.
ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి ,మంత్రాలయం సిఐ రామాంజులు, ఎస్సై శివాంజల్, మాధవరం ఎస్సై విజయ్ కుమార్. పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ ఆరాధన మహోత్సవాలకు శ్రీ వైయస్ జగన్‌కు శ్రీ మఠం ఆహ్వానం



అక్షర విజేత మంత్రాలయం
వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్‌ను కలిసి మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ ఆరాధన మహోత్సవాలకు ఆహ్వానించిన రాఘవేంద్రస్వామి మఠం ప్రతినిధులు.
ఆగష్టు 8 నుంచి 14 వరకు మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలువైయస్ జగన్‌కు ఆహ్వాన పత్రిక, స్వామివారి జ్ఞాపిక అందజేసిన రాఘవేంద్రస్వామి మఠం అసిస్టెంట్ మేనేజర్ నరసింహ స్వామి, ఆలయ సూపరింటెండెంట్ అనంత పురాణిక్..

# ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిచ్చే చంద్రబాబుకి.... విషపూరిత మద్యంతో ప్రాణాలు తీసిన జగన్ మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలి : ప్రత్తిపాటి



**- జగన్ మద్యం స్కామ్..బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైంది. : ప్రత్తిపాటి**

**- ప్రజల ప్రాణాలే పెట్టుబడిగా వ్యాపారంచేసి కోట్లు దోచేసినవారు.. నిస్సిగ్గుగా అమాయకులమంటున్నారు : ప్రత్తిపాటి**

**- కక్షసాధింపులని గగ్గోలు పెట్టే నోళ్లన్నీ జైలుగోడల మధ్య మూతపడతాయి : ప్రత్తిపాటి**

**- కీలెరిగి వాతపెట్టే కూటమిప్రభుత్వంలో వైసీపీనేతల కుట్ర రాజకీయాలు సాగవు : ప్రత్తిపాటి**

అక్షర విజేత చిలకలూరిపేట
మద్యం అమ్మకాల్లో చంద్రబాబుకి.... జగన్ కు ఉన్న తేడా చూడండి.
నాణ్యమైన మద్యాన్ని తక్కువధరకు మాత్రమే రాష్ట్రంలో అమ్మాలని, ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని నిర్మొహమాటంగా చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రజలప్రాణాలు పోయినా పర్లేదు... వారితో విషపూరిత మద్యం తాగించి.. నా ఖజానా నింపండి అని తనపార్టీవారిని, అధికారుల్ని పీడించి రూ.3,700కోట్లు కొల్లగొట్టాడు జగన్ రెడ్డి. ఒకరిది ప్రజల హితం కోరే స్వభావమైతే.. మరొకరిది స్వార్థపూరిత నిరంకుశ విధానం. ఇద్దరి మధ్య ఉన్న బేధాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి.

**మద్యం పాలసీ అంటే కేవలం ఆదాయంగా చూసే నాయకులకు భిన్నంగా చంద్రబాబు మద్యం పాలసీని అమలుచేస్తున్నారు.**

మద్యం పాలసీ అంటే కేవలం ప్రభుత్వానికి వచ్చే ఆదాయంగా మాత్రమే చూసే ముఖ్యమంత్రులకు భిన్నంగా చంద్రబాబు సెప్టెంబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని రాష్ట్రంలో అమలుచేయనుండటం నిజంగా గర్వించాల్సిన విషయం. జగన్ హయాంలో ఏపీ మద్యం ఆదాయం పొరుగురాష్ట్రాలకు వెళ్తే, ఇప్పుడు పొరుగు రాష్ట్రాల్లో మద్యం ఆదాయం తగ్గడం చంద్రబాబు మద్యం పాలసీలో ప్రవేశపెట్టిన సంస్కరణల ప్రభావమేనని చెప్పాలి. వైసీపీ ప్రభుత్వంలో 100 రూపాయలది ఉందా.. 200 ల సీసా ఉందా.. 300ల మందు ఉందా అనే అడిగే పరిస్థితి.. దానికో పేరు.. బ్రాండ్ .. నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ లేబుల్స్ ఏవీ ఉండవు.. కొత్త సీసాలో సరికొత్తగా తయారుచేసిన రంగురంగుల విషపు ద్రావణం మాత్రమే మద్యంగా ఉండేది. మరిప్పుడు.. మద్యపాన ప్రియులకు నచ్చిన బ్రాండ్స్..తక్కువ ధరల్లో .. ప్రధానమైన లిక్కర్ కంపెనీల నాణ్యమైన మద్యం మాత్రమే అమ్ముతున్నారు. అలాంటి దానిలో కూడా ఇంకా ఆల్కహాల్ శాతం తక్కువ ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నిన్నటి సమీక్షలో చెప్పడం..ప్రజలఆరోగ్యరక్షణపై ఆయనకున్న నిఖార్సైన నిబద్ధతకు నిదర్శనం.

**జగన్ మద్యం స్కామ్ బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైంది..**

జగన్ మద్యం స్కామ్... బోఫోర్స్ స్కామ్ కంటే ఘోరమైంది. నాడు బోఫోర్స్ యుద్ధవిమానాల కొనుగోలులో అవినీతికి పాల్పడినందున దేశ భద్రత.. ప్రజల రక్షణకు ఎలాగైతే కనిపించని ప్రమాదం వాటిల్లిందో.. అంతకు 100 రెట్ల ప్రభావం జగన్ మద్యం స్కామ్ వల్ల రాష్ట్రప్రజానీకం అనుభవించింది.. నేటికీ అనుభవిస్తోంది. ప్రజల ప్రాణాలే పెట్టుబడిగా పెట్టి వైసీపీ ప్రభుత్వం యథేచ్ఛగా విషపూరిత మద్యం అమ్మకాలు సాగించింది. బలహీనులైన మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడి వైసీపీనేతలు వేలకోట్లు కొల్లగొట్టారు. అటువంటి వారి పాపాల భారాన్ని నేడు రాష్ట్రంలోని జైళ్లుకూడా మోయలేని పరిస్థితి.

**జగన్ ముఖ్యమంత్రిగా ఉండటమే అన్ని అనర్థాలు..ఆకృత్యాలకు కారణం**

క్రిమినల్ మనస్తత్వమున్న జగన్ .. ముఖ్యమంత్రి స్థానంలో ఉండటమే రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అనర్థాలు, ఆకృత్యాలకు కారణం. మద్యం సహా ఇసుక, ల్యాండ్, శాండ్.. సిలికా, క్వార్జ్ ఆఖరికి మట్టి సహా ప్రకృతి సంపదను, ప్రజల.. ప్రభుత్వ ఆస్తుల్ని యథేచ్ఛగా దోచేసిన జగన్ ఆయన పార్టీనేతలు ఇప్పటికీ చింతచచ్చినా పులుపు చావలేదన్నట్టే మాట్లాడుతున్నారు. లిక్కర్ స్కామే లేనట్టు.. మద్యం అమ్మకాల్లో తామే తప్పుచేయనట్టు.. తమకేమీ తెలియనట్టే బుకాయించడం గుండెలు తీసిన జగన్ బంట్లుకే సాధ్యం. చంద్రబాబు నిజంగా కక్షసాధింపులకు పాల్పడితే.. వైసీపీ నేతలు రోడ్లపైకి కాదు కదా..ఇళ్లలో కూడా ప్రశాంతంగా ఉండలేరు.. కీలెరిగి వాతపెట్టే కూటమిప్రభుత్వంలో తమ ఆటలు సాగవని..బలప్రదర్శనలు కుదవరని.. కుట్రరాజకీయాలు పనిచేయవని జగన్.. వైసీపీనేతలు గ్రహించాలి.

**తాము అమాయకులమనే నోళ్లన్నీ జైలుగోడల్లో మూతపడతాయి**

మద్యం కుంభకోణం గుట్టుమట్లు బయటపడుతున్నా.. నిందితులు ఒక్కొక్కరు పట్టుబడుతున్నా.. ప్రజల రక్తాన్నిపీల్చి దోచి, దాచిన నోట్లకట్లలు కళ్లముందు కనిపిస్తున్నా... సిట్ విచారణలో రోజుకో కొత్త కుట్రకోణం వెలుగుచూస్తున్నా.. ఇంకా నిస్సిగ్గుగా తమకే పాపం తెలియదన్నట్టు మీడియాముందు వేషాలేస్తున్న వారితో పాటు, తాము అమాయకులం.. సచ్ఛీలురం.. తమపై పాలకులు కక్షసాధింపులకు పాల్పడుతున్నారంటున్న వైసీపీ నేతల మురికినోళ్లు, జైలుగోడల మధ్యకు చేరాక మూతపడతాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# పేట పట్టణంలో ఘనంగా టిడిపి నేతల సుపరిపాలన తొలి అడుగు ప్రక్రియ

**-మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు వరహాలు బాబు సహా టిడిపి శ్రేణులు ఇంటింటి ప్రచారం**

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
అధికార కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు వరహాలు బాబు లు ఆపార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృత పర్యటన చేశారు.రాష్ట్ర హెూం,విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఆ పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని గారావారి బీడు,ప్రశాంతి నగర్,బృందావనం తదితర ప్రాంతాలలో ఇంటింటా వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నుల గురించి వివరించారు. మండల టిడిపి అధ్యక్షులు
చించలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు లు
మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు సహా పార్టీ శ్రేణులతో కలిసి
ఇంటింటికి వెళ్లి ఆ ప్రాంత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో
సుపరిపాలన తొలి అడుగు యూనిట్ ఇన్చార్జ్ రాజన ఆది ఐటిడిపి మలిపెద్ది సతీష్,బూత్ ఇంచార్జిలు యర్ర నరేష్,పల్లా శ్రీను, కడియం శివ,తర్రా



సత్యనారాయణ, గునాబత్తుల హరి,టిడిపి నాయకులు, అది సంఖ్యలో తెలుగు మహిళలు కార్యకర్తలు, పాల్గొన్నారు.



**నూతన వాల్మీకి మరియు కనకదాసు విగ్రహ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు వారి తనయులు ఎన్.రాకేష్ రెడ్డి**



అక్షర విజేత మంత్రాలయం
పెద్ద కడుబూరు మండలం ముచ్చిగిరి గ్రామంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు ఎన్.రాకేష్ రెడ్డి. వాల్మీకి మరియు కనకదాసు విగ్రహావిష్కరణ సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలవేసి స్మరించుకున్నారు. సందర్భంగా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి . మరియు వారి తనయులు ఎన్.రాకేష్ రెడ్డి. మాట్లాడుతూ ప్రపంచానికి పవిత్ర రామాయణాన్ని కానుకగా ఇచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి అని,సంస్కృత సాహిత్యంలో ఆదికవి రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి శ్రీ వాల్మీకి మహర్షి అని అన్నారు. శక్తివంతమైన గేయలతో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహెూన్నతుడు 500 ఏళ్ల నాడే సామాజిక అసమానతలను తిరుగులేని తన భక్తితో ఎదురించిన వాడు శ్రీకృష్ణుడిని తన వైపు తిప్పుకున్న వాడు కురుపుల ఆరాధ్య దైవం భక్త కనకదాసు విగ్రహా ఆవిష్కరణలో పలను పాల్గొనడం మా అదృష్టమంటూ వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు రమాకాంత్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి ,జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న మండల అధ్యక్షులు బసలదొడ్డి ఇరన్న కురువ మల్లికార్జున ఏసేబు సొసైటీ చైర్మన్లు మరియు అధికారులు, స్థానిక టీడీపీ,ఐటీడీపి ప్రజాప్రతినిలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు ,వాల్మీకి సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న అదాని స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని. సిపిఎం పార్టీ

**మంత్రాలయం సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి హెచ్ జయరాజ్**



అక్షర విజేత మంత్రాలయం
ప్రభుత్వ అండతో ప్రతిరోజు ప్రతి గంట ప్రతి ఇల్లు ప్రతి మనిషిని శాశ్వతంగా కొల్లగొట్టే ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్ మీ ఇంటికి బిగించకుండా అడ్డుకోండి తిప్పి కొట్టండి విద్యుత్ సర్దుబాటు చార్జీల పెంపును వ్యతిరేకించండి అని సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంత్రాలయంలో విద్యుత్తు ఏ ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాని ఉద్దేశించి సిపిఎం నాయకులు హెచ్ జయరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న అదాని స్మార్ట్ మీటర్లను ప్రజలు ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు అన్నారు ఈ మీటర్ల ద్వారా సామాన్య ప్రజలకు పేదలకుబడుగు బలహీన వర్గాలకు విద్యుత్ బారాలు విపరీతంగా పడే అవకాశం ఉంటుందని వారు అన్నారు దీనివల్ల ఏనాడూ లేని విధంగా కరెంటు వాడే సమయం రాత్రి ఆరు గంటల నుండి 10 గంటల వరకు అధిక రేట్లు వసూలు చేస్తారు అంటే పొగలు ఒక రేటు రాత్రి ఒక రేటు చలికాలం ఒక రేటు వేసవికాలం మరోక రేటు ఎప్పుడు పడితే అప్పుడు రేట్లు పెంచవచ్చు వారి వద్ద ఉండే మన డబ్బులు నుండి మినహాయించుకుంటారు అని వారు అన్నారు మీటర్ బిగించ డమే కాదు 10 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యత ఆదానికంపెనీకి అప్పగించేశారు నెమ్మదిగా విద్యుత్ రంగం మొత్తం ప్రైవేటు కంపెనీల చేతిలోకి వెళు తుంది మన సొమ్ముతో వేసిన విద్యుత్ లైన్లు స్తంభాల నుండి ప్రైవేట్ కంపెనీలు మనకు విద్యుత్ అందించి వాళ్లు కోట్లు గడించుకుంటారు ప్రభుత్వ రంగంలో ఉంటే అడగడానికి అవకాశం ఉంటుంది కానీ విద్యుత్తు ప్రైవేట్ పరమైతే అడగడానికి కూడా వీలు ఉండదు అని తక్షణమే విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేసుకోవాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సి ఐ టి యు టి ప్రాణేష్ టి లక్ష్మన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి ఆంధ్ర రైతు సంఘం నాయకులు ఎస్ వీరేష్ కెవిపిఎస్ నాయకులు జి అంజి తదితరులు పాల్గొన్నారు

**క్యాపిటల్ రీజియన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ అధ్యక్షతన మంగళగిరి మార్కండేయ కాలనీ , బేతాళ మాన్షన్ నందు , పాస్టర్ల సమావేశం జరిగింది**



అక్షర విజేత మంగళగిరి:
అనంతరం ఇటీవల చత్తీస్ ఘడ్ రాష్ట్రం లో మత మార్పిడులు చేస్తున్నారని నిరాధారమైన ఆరోపణలతో అరెస్ట్ చేయబడ్డ , సిస్టర్స్ ప్రీతి మేరీ మరియు వందన ఫ్రాన్సిక్ లకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు సేవ్ క్రిస్టియన్స్ ఇన్ ఇండియా స్టాప్ అట్రాసిటీస్ ఆన్ క్రిస్టియన్స్ అంటూ నిందించారు , భారత దేశానికి క్రైస్తవ్యం విద్య , వైద్యం , సంక్షేమం అందించిందని , భారతదేశ అభివృద్ధి కోసం భాగస్వాములయ్యిందని క్రైస్తవ్యం మత మార్పిడి చేయదని , హృదయ మార్పు మనసు మార్పు , మంచి పరివర్తన కోసం , ప్రజల జీవన స్థితి గతులు మెరుగుపర్చడానికి,పాటుపడుతుందని ఈ సందర్భంగా పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ పునరుద్ఘాటించారు బిజెపి , ఆర్ఎస్ఎస్ , వి హెచ్ పి భజరంగదల్ క్రైస్తవుల పై ద్వేషాన్ని నూరి పోతున్నాయని ఆరోపించారు క్రైస్తవుల పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు ఈ ర్యాలీ లో పలువురు దైవ సేవకులు పిల్లి దయా రత్న కుమార్ , బేతాళ సాల్మన్ రాజు , కడియం బుజ్జి బాబు , వనమా యేసు బాబు , పచ్చిగళ్ళ విద్యాధర రావు , మాతంగి భాస్కర రావు , గుర్రాల దేవ రాజు , గోనె లూథర్ తదితరులు పాల్గొన్నారు , అనంతరం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు

# స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలి

### ప్రజా సంఘాల నాయకుల డిమాండ్




అక్షర విజేత జీలుగుమిల్లి.

స్పాట్ మీటర్ల పేరుతో ప్రజా దోపిడీని అరికట్టాలి ఆదాని స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని ప్రజాసంఘాల ప్రజా వేదిక ఆధ్వర్యంలో జీలుగుమిల్లి సభ స్టేషన్ వరకు ర్యాలీ ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాని ఉద్దేశించి ప్రజాసంఘాల ప్రజా వేదిక నాయకులు ఈబి చర్ల భూషణం, కారం దారయ్య, తెల్లం దుర్గారావు లు, కట్టం ముత్యాలరావు మాట్లాడుతూ..

నాడు ప్రతిపక్షం నేడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పగలకొట్టండని ప్రస్తుత మంత్రి కూటమినేత లోకేష్ ఆరోజు పిలుపునిచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం మాట తప్పిందని నమ్మకద్రోహం చేసిందని సంవత్సర కాలంలో కరెంట్ బిల్లులు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారని చార్జీలు పెంచడం లేదంటూ ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని ఏ వస్తువుకి సర్వీసు లేనివిధంగా వాడుకున్న ఐదేళ్ల తర్వాత కూడా ఇప్పుడు నోటు వచ్చిందని పేరుతో ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు జనం నుండి వసూలు చేసే విధానాన్ని సంస్కరణల పేరుతో టిడిపి ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిందని ఈ అక్రమ ఒప్పందాలు అవినీతి చర్యలతో ఖర్చులు పెంచి ప్రజల నుండి సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం అన్యాయమని అన్నారు 2022 2023 2024 సంవత్సర కాలంలో ప్రజలు వాడుకున్న కరెంటు బిల్లులను కట్టిన మళ్లీ అదనంగా రూ . 15, 485 కోట్లు సర్దుబాటు చార్జీలు కూటమి ప్రభుత్వం మోపిందని 2014 నుండి 2019 వరకు వాడుకున్న కరెంటుకు మళ్ళీ అదనంగా 3 వేల కోట్ల ట్రూ ఆఫ్ చార్జీలు గత 36 నెలల నుండి వసూలు చేస్తున్నారని ప్రతి నెల అదనంగా 40 పైసలు ఇంధన సర్దుబాటు చార్జీలు రాష్ట్రంలో ప్రజల నుండి అక్రమంగా వసూలు చేస్తున్నారని ఈ ఒక్క సంవత్సరంలోనే 2, 787 కోట్ల అదనపు భారం వేసారని ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు ప్రస్తుతం ఉన్న పాత మీటర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని ఇది మీటర్ మార్పు మాత్రమే కాదని విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు కార్పొరేటులకు కట్టబెట్టడానికి కుట్రలు చేస్తున్నారని ఇప్పటికే బడా కంపెనీలు దేశంలో 23 లక్షల కోట్ల అడ్వాన్సురూపంలో జనం నుండి గుంజుతున్నారని ఈ మీటర్ ఖర్చు సింగిల్ ఫేస్ కు 9000 రూపాయలు 3 పేస్ కు 17వేల రూపాయలు 93 నెలల్లో వాయిదాల పద్ధతిలో జనం నుండి వసూలు చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు ఇక గంటకి రీడింగ్ తీసే విధంగా పగలు కంటే రాత్రి వాడే కరెంటుకు అధిక బిల్లులు వేసే విధంగా వేసవికాలంలో ఎక్కువ రేట్లు పెంచే విధంగా వైర్లెస్ టెక్నాలజీ ద్వారా ఆధాని కార్యాలయంలో ఉండి మన మీటర్ను ఆపరేట్ చేసే విధంగా చర్యలు ఉంటున్నాయని అన్నారు ఇప్పటికే ప్రధాన నగరాలలో మెజారిటీగా స్మార్ట్ మీటర్లను విద్యుత్ సంస్థల వారు బలవంతంగా బిగిస్తున్నారని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కేంద్ర విద్యుత్ చట్టాన్ని సవరణలు చేయకముందే ఆమోదం కాకముందే అమలు ప్రారంభించిందని దేశమంతా ప్రీపెయిడ్ స్పాట్ మీటర్లు పెట్టాలని చూస్తుందని కేంద్రం షరతులకు గుడ్డిగా లొంగిపోయి కూటమి ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు ఆదాన్ని స్మార్ట్ మీటర్లు పెట్టిన మీటర్లు తొలగించాలని ట్రూ ఆఫ్ ఇంధన సర్దుబాటు చార్జీల విధానాన్ని పూర్తిగా తొలగించాలని అదనపు భారాలు తగ్గించాలని ఎప్పటి వరకు వసూళ్లు చేసిన సర్దుబాటు చార్జీలను తిరిగి ప్రజలకు చెల్లించాలని స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎడ్లపల్లి నాగేశ్వరరావు, కరక నాగన్న, డోల నరసారావు, కొప్పుల నాగరాజు, కారం బుజ్జి, వీరంకి దుర్గారావు, చిట్టి బొమ్మ కొండలరావు, సిరి బత్తుల సీతారామయ్య, నేల్టూరి అప్పారావు, ఓకే రవికుమార్ సోదం సూరిబాబు



## తహశీల్దారుకి వినతి పత్రం అందజేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు

అక్షర విజేత గుడిబండ

మండల కేంద్రంలోని పాత్రికేయ మిత్రులందరికీ కలిసి మంగళవారం తహశీల్దార కార్యాలయం నందు పాత్రికేయులు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని తహసిల్దార్ వారికి వినతి పత్రం అందజేశారు మండల కేంద్రంలో ఇళ్ల స్థలం ఇంటి నిర్మాణం ప్రభుత్వ జర్నలిస్టు కోసం స్థలం మంజూరు చేయాలని, కూటమి ప్రభుత్వం వచ్చి ఒకటిన్నర సంవత్సరం దాటిన ఇంతవరకు అక్రిడిటేషన్ పంపిణీ చేయలేదు త్వరలో అక్రిడిటేషన్ మంజూరు చేయాలని ఉచిత ఆరోగ్య భీమా,జర్నలిస్ట్ పిల్లలకు కార్పొరేటర్ విద్యాసంస్థలు ఉచిత విద్య అందించాలని మరియు మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం భవననిర్మాణానికి నిధులు కేటాయించాలని ఇతర రాష్ట్రాలు 60 సంవత్సరాలు నిండిన వారికి జర్నలిస్టులకు 15వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నారు మన రాష్ట్రంలో కూడా ప్రింటర్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిప్యూటీ రీ సర్వే తాహశీల్దార్ రాంభూపాల్ రెడ్డికి వినతి పత్రంలో డిమాండ్లు పేర్కొని అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిమీడియం విలేకరులు సన్న లింగప్ప, నాగరాజు,తిమ్మన్న, శివన్న, శ్రీధర్,రాజకుమార్ ఎస్.హనుమంత రాయుడు,రంగధామప్ప, తిప్పేస్వామి,సురేష్ స్వామి, శివరాజు, అంజన రాయుడు, పాల్గొన్నారు

## చిలకలూరిపేటలో తాసిల్దార్ షేక్ హుస్సేన్‌కు విజ్ఞాపన పత్రం అందజేసిన జర్నలిస్టులు

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలి**

**ఏపీయుడబ్ల్యుజే జిల్లా కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్**

**స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు షేక్ మస్తాన్ వలి**







అక్షర విజేత చిలకలూరిపేట

రాష్ట్రవ్యాప్తంగా ఏపీయుడబ్ల్యూజే డిమాండ్స్ డే లో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు పిలుపు మేరకు చిలకలూరిపేటలో ఏపీయుడబ్ల్యుజే చిలకలూరిపేట శాఖ ప్రెస్ క్లబ్ తరఫున చిలకలూరిపేట తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి నూతనంగా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని, ఇంటి నివేసన స్థలాలు కేటాయించాలని,భీమా సౌకర్యం కల్పించాలని జర్నలిస్టుల కోరికలను వెంటనే అమలుపరిచేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యుజే జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అశోక్ కుమార్ ,స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు షేక్ మస్తాన్వలి, మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన కోరికలను వెంటనే ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ షేక్ దరియా వలి, కొచ్చర్ల చందు,నాదెండ్ల సుందర్ బాబు, సాతులూరి బెంజిమెన్, అమ్మనబ్రోలు శివ నారాయణ, ఆంజనేయులు, కొండపాటి రమేష్,షేక్ సిద్ధిక్,యాసం రవి కిరణ్ , నరసింహుల శ్రీకాంత్, రావిపటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరు బిట్ - 1 ఎంపిటిసి స్థానాన్ని కైవసం చేసుకున్న 1ఎంపీటీసీ ఎన్నిక ఏకగ్రీవం-

**..టిడిపికి చెందిన చలమచర్ల కామేశ్వరమ్మ ఏకగ్రీవ ఎన్నిక...**

**పలువురు శుభాకాంక్షలు.**



మనుబోలు. 5.8.2025. )నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంవిడవలూరు బిట్ – 1 ఎంపీటీసీగా తెలుగుదేశం పార్టీకి చెందిన చలంచర్ల కామేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడాది క్రితం ఎంపీటీసీ భవానమ్మ మృతితో విడవలూరు బిట్ – 1 ఎంపీటీసీ నిర్వహించిన ఉప ఎన్నికలో ఓటమి తప్పదని ప్రతిపక్ష వైసిపి అభ్యర్థిని ప్రకటించలేదు. తెలుగుదేశం పార్టీకి చెందిన చలంచర్ల కామేశ్వరమ్మ తో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి ని కూడా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ఉపసంహరణ సమయానికి ఇండిపెండెంట్ అభ్యర్థిని నామినేషన్ ఉపసంహరించు కోవడంతో రిటర్నింగ్ అధికారులు బి మోహన్ రావు, సూర్య కుమారులు కామేశ్వరమ్మ ఏకగ్రీవ ఎన్నికను ధృవీకరిస్తూ డిక్లరేషన్ ఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి నాయకత్వంలో విడవలూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విడవలూరు బిట్ – 1 ఎంపీటీసీగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరమ్మకు స్థానిక టిడిపి నాయకులు సత్యం రెడ్డి, మాతూరు శ్రీనివాసులురెడ్డి మరియు బెజవాడ గోవర్ధన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు

## ఎమ్మెల్యేను సన్మానించిన బైరెడ్డి పల్లి సింగిల్ విండో కార్యవర్గం

పలమనేరు

పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని పలమనేర్ మండలం బైరెడ్డిపల్లి సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు మంగళవారం సన్మానించారు. బైరెడ్డి పల్లి సింగిల్ విండో చైర్మన్ గా నాగరాజు, డైరెక్టర్లుగా దివాకర్ రెడ్డి, విశ్వనాథ్ గౌడ్ లు నియమితులయ్యారు. దీంతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి పల్లి మండల నాయకులు కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టి, రఘు చంద్ర గుప్తా, భువన చంద్ర గౌడ్, గోవిందస్వామి,శేషు, మంజునాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, అరుణ్, తదితరులు ఉన్నారు...


## సిపిఐ పార్టీ 24వ మహాసభను జయప్రదం చేయాలని నగరిలో ఇంటింటికి కరపత్రాలు.



నగరి ఆగస్టు 5

నగరిలో జరుగు చిత్తూరు జిల్లా సిపిఐ పార్టీ నాలుగవ మహాసభ జయప్రదం చేయాలని ఈ సందర్భంగా 9వ వార్డులో అవార్డు నాయకులు మహేంద్ర,ముత్తు,సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ పార్టీ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నా.సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు జరుపుకుంటున్న సందర్భంగా నగరి లో పార్టీ జిల్లా మహాసభలో నిర్వహించడాన్ని ఆనందంగా ఉందని అదేవిధంగా నిరంతరం ప్రజా సమస్యలను గుర్తిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాల పరిష్కారమని ప్రజలందరూ తమ సమస్యల పరిష్కారానికి ఐకపోరాటానికి సిద్ధం కావాలని కోరారు.ఈరోజు నగర పట్టణంలో అనేక సమస్యల పైన కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తున్నది,ఇంటి పట్టాలు డ్రైనేజీ రంగు నీళ్ళ పైన,అనేక ప్రజా సమస్యలను గుర్తించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా సిపిఐ పార్టీ ముందున్నది. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న ఉద్యోగ కార్మికుల సమస్యల పైన కార్మికుల వేతనాలకు సంబంధించి ఉద్యోగ భద్రతకు సంబంధించి అనేక సమస్యల పైన నిరంతరం సమస్యలను గుర్తించి పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ పార్టీ గొప్ప ఘన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభ నగరిలో నేర్పించుకోవడం నిర్వహించుకోవడం దేనికి నియోజకవర్గంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు కార్మిక వర్గం ఉద్యోగస్తులు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని.ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా 9వ వార్డు కమిటీ నాయకులు యేసయ్య, మహేంద్ర,ముత్తు,రాజ వేలు, సురేష్,క్రాంతి,కుప్పయ్య,మేరీ, నందిని,సెల్వి,కుందేమ్మ,చిరంజీవి, కొట్టియమ్మ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో భేటీ అయిన సులూరుపేట ఎమ్మెల్యే..



మనుబోలు. 5.8.2025.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని ఉండవల్లి లోని నివాసంలో కలిసి నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, త్వరలో మా నియోజకవర్గానికి రావాలని కోరిన తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ

## పొల్యూషన్ బోర్డ్ మెంబర్ నాగేశ్వర రాజును సన్మానించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్

చిత్తూర్ న్యూస్... రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ నగలపాటి నాగేశ్వరరాజు ను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్ సన్మానించి సత్కరించారు.. ఈ సందర్భంగా నాగేశ్వరరాజు మాట్లాడుతూ నేను తెలుగుదేశం పార్టీ క్షత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు నా సేవలను గుర్తించి రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్గా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.. అలాగే ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి అలాగే మంత్రి లోకేష్ బాబుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వర రాజు ను ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జెయ్ చంద్ర నాయుడు, యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ కార్వేటి నగరం మండల అధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, పార్లమెంటరీ సెక్రటరీ బాబు నాయుడు, మాజీ సర్పంచ్ చిరంజీవి, జనసేన ఉపాధ్యక్షుడు చందు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మర్రిచెట్టు సంఘం, తెట్టు అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

కందుకూరు, : ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని కరేడు సెక్టార్ మర్రిచెట్టు సంఘం అంగన్వాడి కేంద్రం నందు మరియు గుడ్లూరు మండలంలోని మోచర్ల పంచాయతీ లోని తెట్టు గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను జరపడం జరిగింది. ఉలవపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు ఈ వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగలక్ష్మి,కామేశ్వరి మాట్లాడుతూ తల్లి యొక్క పాలను పుట్టిన గంటలో బిడ్డకు తాపడం వలన వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని. బిడ్డకి పోషకాహారం అందుతుందని. బ్రెయిన్ డెవలప్ అవుతుందని.అలాగే బిడ్డకు అరుగుదల మెరుగ్గా ఉంటుందని అలర్జీల నుంచి బిడ్డను కాపాడుకోవచ్చని. అంతేకాకుండా పాలన ఇచ్చిన తల్లికి కూడా మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా బాగుంటుందని ఆరోగ్య భవితకు పునాది తల్లిపాలని. ఆర్థికంగా రక్షణ కల్పిస్తాయని. పుట్టిన బిడ్డకు తల్లిపాలు రక్షణ కవచంగా పనిచేస్తాయని. తల్లి కూడా బిడ్డకు పాలు ఇవ్వడం వలన ప్రసవం నుండి త్వరగా కోలుకోవచ్చని.. భయంకరమైన క్యాన్సర్ డయాబెటిస్ లాంటి వ్యాధులు రాకుండా కాపాడతాయని. .అక్కడికి వచ్చిన బాలింతలకు తల్లులకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రత్యేకతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగలక్ష్మి, కామేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ వరలక్ష్మి. కే కొండమ్మ. ఆయా పి ప్రశాంతి తదితరులుపాల్గొన్నారు